




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 263

పేజీలు : 6 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 27 ఫిబ్రవరి 2024


# ప్రజల కల సాకారం చేసాం

- సీమను తిట్టే బాబు కావాలా.. మంచి చేసే మీ బిడ్డ కావాలా?
- కుప్పంకు ప్రయోజనంలేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం
- చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా
- కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి
- కుప్పంలోని శాంతిపురం సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**కుప్పం,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 35 ఏళ్లు కుప్పం నియోజకవర్గానికి ఎమ్మెల్యే. ఆయన వల్ల మంచి జరిగిందా?. మీ బిడ్డ ప్రభుత్వంలో మంచి జరిగిందా అనేది ఆలోచించుకోవాలని కుప్పం ప్రజలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. రెండు లక్షల మంది ప్రజలకు మంచినీరు, సాగునీరు అందించాలని మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కలను సాకారం చేసిందని సీఎం జగన్ చెప్పుకొచ్చారు. కుప్పంలోని శాంతిపురం సభలో సీఎం జగన్ మాట్లాడుతూ '2022లో కుప్పంకు వచ్చినప్పుడు కృష్ణా నీటిని తీసుకొస్తానని హామీ ఇచ్చాను. ఇప్పుడు కృష్ణా జలాలను సగర్వంగా కుప్పంకు తీసుకువచ్చాం. 672 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలు కుప్పం ప్రవేశించాయి. కుప్పం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేస్తామని చెప్పిన చేసి చూపించాం. కుప్పానికి కృష్ణమ్మ నీరు తీసుకొచ్చింది మీ బిడ్డ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కుప్పానికి 35ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు ఏం చేశాడని సీఎం జగన్ ప్రశ్నించారు. ప్రజల గురించి, పేద వాడి గురించి ఆలోచన చేసే మీ బిడ్డ మార్క్ రాజకీయం కావాలా? లేక మోసం చేసే చంద్రబాబు కావాలా? అని ముఖ్యమంత్రి జగన్ కుప్పం ప్రజలను అడిగారు. చంద్రబాబుకు నా మీద కోపం వచ్చినప్పుడల్లా కొన్ని మాటలు వస్తుంటాయి. పులివెందులను, కడపను తిడతాడు. చివరికి రాయలసీమను కూడా తిడుతూ ఉంటాడు. కానీ అందుకు భిన్నంగా మీ జగన్ ఏనాడూ కూడా ఇక్కడి ప్రజల్ని గానీ, కుప్పం నియోజకవర్గాన్ని కానీ ఒక్క మాట అనలేదు. పైగా మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని మంచి చేస్తున్నది మీ బిడ్డ. చంద్రబాబు ఎంత అన్యాయస్తుడంటే ఇచ్చే అరకొర సొమ్ముకూడా తన నియోజకవర్గంలో కూడా తనవారు, తనకు కాని వారు అని ఎలా విభజించాడో నేను చెప్పిన ప్రతి పథకంలో పెరిగిన లబ్ధిదారులను చూస్తే అందరికీ అర్థం అవుతుంది. ఈ పెద్దమనిషి బీసీలు ఎక్కువగా ఉన్న ఇక్కడ, తన ధనబలం చూపిస్తూ ఈ నియోజకవర్గానికి వచ్చి బీసీల సీటు కబ్జా చేసి 35 ఏళ్లుగా రాజ్యం ఏలుతున్నాడు. కనీసం ఇక్కడ సొంత ఇల్లు అయినా కట్టుకున్నాడా? ఆయన ఎమ్మెల్యేగా గెలవడం కోసం మీతో పని కావాలి. కానీ ఇక్కడ ఇల్లు కట్టుకోవాలని ఆలోచన కూడా ఏరోజూ రాలేదంటే ఈ మనిషి మీ మీద చూపిస్తున్న ప్రేమ ఎలాంటిదో అర్థం చేసుకోవాలని కోరారు.

**పొత్తులెందుకు అని అడిగితే మాట్లాడడు :** సొంత నియోజకవర్గానికే మంచి చేయని ఈ మనిషి 75 సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత మరో నలుగురితో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లోకి దిగుతున్నాడు. పొత్తులెందుకు అని అడిగితే మాట్లాడడు. మీ పేరు చెబితే ఒక్క మంచి పని అయినా ఉందా? ఒక్క స్కీమ్ అయినా ఉందా అని అడిగితే మాట్లాడడు. ప్రజల గురించి, పేద వాడి గురించి ఆలోచన చేసే మీ బిడ్డ మార్క్ రాజకీయం కావాలా? లేకపోతే ఎన్నికల్లో మిమ్మల్ని ఉపయోగించుకొని తర్వాత గాలికి వదిలేసే రాజకీయం చంద్రబాబు చేస్తున్నది కావాలా?. 14 సంవత్సరాలు తాను చేసింది ఏంటంటే ఒక పెద్ద సున్నా కనిపిస్తుంది. ఎన్నికలు వచ్చే సరికే ప్రజల్ని వెన్నుపోటు పొడవడం కోసం, మోసం చేయడం కోసం రంగులతో మేనిఫెస్టో తెస్తాడు. ప్రతీ ఇంటికీ కేజీ బంగారం, బెంజ్ కారు కొనిస్తానంటాడు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకని వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా? :** కుప్పానికి ఏమీ చేయని చంద్రబాబు ఇక్కడ ఎమ్మెల్యేగా అర్హుడేనా?. చంద్రగిరిలో మంత్రిగా ఉంటూ పోటీ చేసిన చంద్రబాబు చిత్తుగా ఓడారు. 35 ఏళ్లు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండి కనీసం ఇల్లు కూడా కట్టుకోలేదు. కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా?. 14 ఏళ్లు సీఎంగా ఉండి ఏ ఒక్క ఇంటికైనా మంచి చేశారా?. మంచి చేసుంటే చంద్రబాబుకు పొత్తులెందుకు?. కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి. రంగాను హత్య చేయించింది చంద్రబాబే కదా. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ తరపున భరత్‌ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించండి. భరత్ గెలిచిన తర్వాత మంత్రి చేస్తాం. కుప్పాన్ని ఇంకా అభివృద్ధి చేస్తాం. రెండు లక్షల మంది ప్రజలకు మంచినీరు. సాగునీరు అందించాలని మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కలను సాకారం చేసింది. కృష్ణా జలాల నిల్వ కోసం మరో రెండు ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టాం. అందుకోసం పరిపాలనపరమైన అనుమతులు కూడా ఇచ్చాం. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులను నింపుతాం. ఒక టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో కుప్పంకు సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తున్నాం. 6300 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. ఈ 35 ఏళ్ల కాలంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయలేకపోయారు. కుప్పంకు ప్రయోజనంలేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం. కుప్పం

## సచివాలయంలో సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఆవిష్కరణ కార్యక్రమం







**తెలంగాణ, కలంకౌంటర్ :** ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అధికారులు.

## జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు



**పశ్చిమగోదావరి జిల్లా,కలంకౌంటర్ :** నరసాపురానికి చెందిన మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం జనసేన పార్టీలో చేరారు. హైదరాబాద్ లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ చేరికతో పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని, ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరం అని పవన్ కళ్యాణ్ అన్నారు. రాజకీయాల్లో సుబ్బారాయుడు అనుభవం జనసేన విజయానికి దోహదం చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉన్న కొత్తపల్లి సుబ్బారాయుడు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు విద్యుత్ శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు కేబినెట్ లో పని చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలోనూ కీలకంగా పని చేశారు. అనంతరం వైసీపీలో చేరారు. ఇటీవల జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సోమవారం మంచి రోజు కావడంతో జనసేన పార్టీలో చేరారు.

# టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్

- పొత్తును చెడగొట్టేందుకు జగన్ శతవిధాలా ప్రయత్నం చేశాడు...ఇప్పుడూ కుట్రలు చేస్తున్నాడు
- ఉత్తరాంధ్ర ద్రోహి జగన్-అబద్ధాలు చెప్పడంలో పీహెచ్.డీ చేశాడు
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీని పట్టించుకోడు..కోట్ల ఖర్చుచేసి బుల్లెట్ ప్రూఫ్ బస్సులు కొన్నాడు
- పేదల పథకాలు రద్దు చేసి..వేలకోట్లు దోచేసిన జగన్ పేదల సీఎం అంటే జనం నమ్మాలా.?
- శ్రీకాకుళం రా..కదలిరా సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**శ్రీకాకుళం,కలంకౌంటర్ :** శ్రీకాకుళం జిల్లా టీడీపీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి ఆదరిస్తున్న మీరు మళ్లీ ఆదరిస్తారని నమ్ముతున్నా. ఈ జిల్లా నా మనసుకు ఎంతో దగ్గర. నేను ఎప్పుడూ అభిమానించే జిల్లా. రాష్ట్రానికి సమర్థమైన నాయకత్వాన్ని అందించిన జిల్లా ఇది. నా మిత్రుడు, ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ ఎర్రన్నాయుడు సొంత జిల్లా ఇది. బీసీ సింహం ఎర్రన్నను స్మరించుకుంటూ సభను మొదలుపెడదాం. అరాచక పాలనను ఇంటికి పంపేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా లేదా? వైసీపీ రాక్షస పాలనలో అందరం బాధితులమే. నేనూ బాధితుడినే. అచ్చెన్నాయుడిని ఎలా అరెస్ట్ చేశారో చూశాం. కళా వెంకట్రావుపై తప్పుడు కేసులు పెట్టారు. రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం. విభజనతో రాష్ట్రం నష్టపోయింది. అభివృద్ధి చేయాలనే పంతంతో 2029 విజన్ తయారుచేసుకున్నాను. అమరావతి, పోలవరం, పరిశ్రమలకు పెద్దపీట వేశా. విభజన కంటే జగన్ రెడ్డి విధ్వంసపాలన వల్లే ఏపీ ఎక్కువ నష్టపోయింది. జగన్ పని అయిపోయింది. రాజకీయ తుపానుకు నాంది పడింది. ప్రజా వ్యతిరేకత పెను తుఫానుగా మారుతుంది. వైసీపీ చిత్తుచిత్తుగా ఓడుతుంది.

**జగన్ పాలనలో పేదలు...నిరుపేదలయ్యారు..** జగన్ రెడ్డి పాలనలో ఒక్కరి జీవితాల్లోనైనా మార్పు వచ్చిందా? జగన్ పాలనలో పేదలు మరింత నిరుపేదలయ్యారు. వైసీపీ నేతలు ధనవంతులయ్యారు. రూ.10 రూ.100 దోచుకునే దొంగ జగన్ రెడ్డి. యువతకు ఉద్యోగాల్లేవు..నిత్యావసర ధరలు పెరిగాయి. మహిళలకు రక్షణ లేదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కు పోయింది. నేను పేదల మనిషి అని జగన్ కొత్త డ్రామా చేస్తున్నాడు జగన్ రెడ్డి. నువ్వు ఏవిధంగా పేదవాడివో చెప్పాలని సవాల్ చేస్తున్నా. ఇప్పుడు మీరంతా సిద్ధమా...మీ ఓటుతో కలియుగ భస్మాసురుడిని ఓడించేందుకు సిద్ధమా? 9 సార్లు కరెంటు చార్జీలు పెంచిన నువ్వు పేదల ప్రతినిధివా? రూ.200 వచ్చే బిల్లు రూ.800 రావడానికి నువ్వు కాదా కారణం? 3 సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచిన వ్యక్తి పేదవాడా? ఆర్టీసీ నష్టాల్లో ఉంటే పట్టించుకోడు. కోట్ల ఖర్చు బుల్లెట్ ప్రూఫ్ బస్సులు పెట్టుకుంటున్నాడు. నువ్వా పేద వాడివి? అన్నా క్యాంటీన్లు మూసేశాడు. పేదవాడికి అన్నం పెడితే సహించలేని వ్యక్తి పేదల ప్రతినిధా? మద్యం రేట్లు పెంచేశాడు. రూ.500 సంపాదిస్తే రూ. 300 తాగుడికే పోతోంది. మరి మా ఆడబిడ్డలు ఇల్లు ఎలా నడిపేది? నాశిరకం మద్యంతో మహిళల మాంగళ్యాలు తెంచుతున్నాడు. పేదల రక్తం తాగే వ్యక్తి పేదల ప్రతినిధి అవుతాడా?

**జగన్ నాటకాల ముందు సురభినాటకాలూ పనిచేయవు..** చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి ఎవరు తమ్ముళ్లూ...జగన్ ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం వేశాడు. జగన్ రెడ్డి నాటకాల ముందు సురభి నాటకాలు కూడా పనిచేయవు. రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టాడు. నువ్వా పేదవాడివి? పేదలకు టిడ్కో ఇళ్లు కట్టివ్వకుండా హైదరాబాద్, బెంగుళూరు సహా అన్ని చోట్ల ప్యాలెస్ లు కట్టుకున్నాడు. సాక్షి పత్రికకు వెయ్యి కోట్ల ప్రకటనలు ఇచ్చాడు. ఇతని సాక్షి కోసమే ప్రభుత్వం ఉందనుకుంటున్నాడు. చెత్త సలహాదారుల కోసం రూ.680 కోట్ల ప్రజాధనం దోచిపెట్టాడు. మీకు ఉద్యోగం రావాలన్నా...మీ భవిష్యత్ బాగుండాలన్నా టీడీపీ %--%జనసేన ప్రభుత్వం రావాలి. మీకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకూ రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. యువత రోడ్డు మీదకు వచ్చి సైకిల్ ఎక్కి టీడీపీ-జనసేన జెండాలు పట్టుకోండి. కొత్త ఓటర్లు మీ భవిష్యత్ ను బంగారు బాటవైపు వేయండి. ఇంట్లో కూర్చోకుండా బాధ్యతగా ఓటు వేయండి. హైదరాబాద్ కంటే బ్రహ్మాండంగా ఉండాలని అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టాం. తెలంగాణ తలసరి ఆదాయం కంటే మన ఆదాయం తక్కువుంది. ఐదేళ్లు కష్టపడి 35 శాతం నుంచి 27 శాతానికి ఆ వ్యత్యాసం తగ్గించాం. తెలుగుదేశం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే మన పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేది. జగన్ రెడ్డి అరాచ పాలన వల్ల ఏపీ-తెలంగాణ మధ్య తలసరి ఆదాయంలో 44 శాతం తలసరి తేడా వచ్చింది. దీని వల్ల ఏడాదికి ప్రతి వ్యక్తి రూ.80 వేలు పోగొట్టుకుంటున్నాడు. ప్రభుత్వం అంటే సంపదను సృష్టించాలి. ఆ సంపదను పేద ప్రజలకు ఇవ్వాలి. అప్పులు చేసి బటన్ నొక్కి, సహజవనరులను మింగేస్తే ప్రజలు నష్టపోతారు. సంపద సృష్టించడం తెలిసిన టీడీపీ.

**పేదరికం లేని సమాజమే లక్ష్యం..** పేదరికం లేని సమాజాన్ని చూడాలనేది ఎన్టీఆర్ కల. అందుకే ఆనాడు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించాడు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెట్టాడు. నేను వచ్చాక ఆడబిడ్డల కోసం డ్వాక్రా సంఘాలు తెచ్చాను. సూపర్-6 లో భాగంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. దీపం పథకం కింద గ్యాస్ ఇచ్చాను. దీపం పథకాన్ని అమలు చేస్తే దుర్మార్గుడు ఆపేశాడు. మూడు గ్యాస్ సిలిండర్ ఇచ్చి ప్రజల ఇంట్లో మరలా దీపాన్ని వెలిగిస్తాం. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం. రైతులను రాజులు చేసే బాధ్యతతో పాటు వాణిజ్య పంటలకు సహకరిస్తాం. అన్నదాత పథకం ద్వారా రూ.20 వేలు అందిస్తాం. బీసీలకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తాం. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి ఒక డిక్లరేషన్ ను త్వరలోనే ప్రకటిస్తాము. చెత్త పన్ను రద్దు చేస్తాం. మద్యంపై దోపిడీ అరికడతాం. ఉచితంగా ఇసుకను ఇస్తాం. రైతులకు సబ్సీడీలను తిరిగి అమలు చేస్తాం..కరెంటు బాదుడు నివారిస్తాం. పెట్రోల్ ధరలు నియంత్రణ చేసి పేదవాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.

**ఉత్తరాంధ్ర ద్రోహి జగన్..** ఉత్తరాంధ్ర ద్రోహి జగన్ రెడ్డి. అబద్ధాలు చెప్పడంలో జగన్ రెడ్డి పీహెచ్‌డీ చేశాడు. ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తామని చెప్పి నాశనం చేశాడు. ఉత్తరాంధ్ర సృజల శ్రవంతి ద్వారా గోదావరి నీళ్ళు వంశధారకు అనుసంధానమైతే శ్రీకాకుళం జిల్లాకు నీటి ఎద్దడి ఉండదు. అందుకని రూ.2 వేల కోట్లు గతంలో నేను మంజూరు చేస్తే ఐదేళ్ళో జగన్ రెడ్డి చేసిన ఖర్చు రూ.5 కోట్లు మాత్రమే. స్పీకర్‌కు, మంత్రికి సిగ్గు ఉందా? తారక రామ తీర్థ సాగర్ కోసం ఐదేళ్ళో నాడు రూ.284 కోట్లు నేను ఖర్చు చేస్తే నేడు జగన్ రెడ్డి ఐదేళ్ళ పాలనలో రూ.76 కోట్లు ఖర్చు చేశాడు. మహేంద్ర తనయ కోసం రూ.553 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి రూ.26 కోట్లు ఖర్చు చేశాడు. తోటపల్లి ప్రాజెక్టుకు రూ.237 కోట్లు మేము ఖర్చు చేస్తే జగన్ రెడ్డి రూ.68 కోట్లు ఖర్చు చేశాడు. వంశధార ఫేజ్-2కి రూ.420 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. వంశధార-నాగావళి లింక్ కెనాల్ కోసం రూ.145 కోట్లు ఖర్చు చేశాం. జగన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. రూ.1,600 కోట్లు 2014-2019 వరకు నేను ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ఖర్చు చేసింది కేవలం రూ.594 కోట్లు మాత్రమే. మళ్లీ మేము అధికారంలోకి రాగానే ప్రాజెక్టును పూర్తి చేసి ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటాం.

**టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్.** టీడీపీ-జనసేన కూటమి సూపర్ హిట్. వైసీపీ నాయకులకు ప్యాంట్లు తడిచాయి. ఎక్కడికెక్కడ భయం పట్టుకుంది. కనీసం అభ్యర్థులు కూడా వైసీపీకి దొరకడం లేదు. ఇంఛార్జులు అంటూ జాబితాలను విడుదల చేశారు...ఇప్పుడేమో వారు అభ్యర్థులు కాదని చెప్తున్నారు. ఇక నువ్వు దేనికి సిద్ధం జగన్ రెడ్డి? నేను సవాల్ విసురుతున్నా 99 మంది అభ్యర్థులను ప్రకటించి యుద్ధానికి మేము సిద్ధంగా ఉన్నాం. కానీ జగన్ రెడ్డి మాత్రం యుద్ధానికి రాకుండా ప్రారంభానికి ముందే పారిపోతున్నాడు. టీడీపీ-జనసేన పొత్తు మా కోసం కాదు...5 కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తు కోసం పొత్తు పెట్టుకున్నాం. వైసీపీ విముక్తి రాష్ట్రాన్ని తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. మా నిర్ణయాన్ని ప్రజలు ఆమోదించారు. ప్రజలకు లేని బాధ వైసీపీకి ఎందుకు? దేనికి అంటే వారికి మా కూటమి అంటే భయం. అందుకే కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చులు, విద్వేషాలు పెట్టి రెచ్చగొడుతున్నాడు. ఇటువంటి నీచ, చవట రాజకీయాలకు స్వస్తి పలుకుదాం. నేను ఎంపిక చేసిన అభ్యర్థులు ప్రజాభిప్రాయం ద్వారా ఎంపిక చేసినవారే. ప్రజలు ఆమోదించిన వారికే సీట్లు ఇవ్వాలనే కొత్త విధానానికి నేను శ్రీకారం చుట్టాను. కోటి 30 లక్షల మందికి ఫోన్ల ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకొని మంచి అభ్యర్థులను ప్రకటించాను. వారిని ప్రజలు ఆశీర్వదించాలి. మన ధ్యేయం వైసీపీని ఇంటికి పంపించాలి. రాజకీయాలకు పనికి రాని వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి.

**ఉత్తరాంధ్రలో జగన్ ముఠా దోపిడీ..** ఎవడో సుబ్బారెడ్డి అనేవాడు కడప నుంచి వచ్చి ఇక్కడ భూములను కొట్టేస్తాడని, నేను కొట్టలేక పోతున్నాని రెవెన్యూ మంత్రి అధర్మన బాధపడుతున్నాడు.

## క్రిస్టియన్ మైనారిటీ సెల్ సమావేశం లో పేర్ని కిట్టు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నూతన కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మచిలీపట్నం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు).

## న్యాయవాదుల అభినందనలు





**తిరువూరు (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** తిరువూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొలకపూడి శ్రీనివాసరావు ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ప్రముఖ న్యాయవాదులు.

## అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధి ,శంకుస్థాపన వేడుకలు

● రైల్వే స్టేషన్ అభివృద్ధికి 26.78 కోట్లు మంజూరు



**గుడివాడ,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా గుడివాడ రైల్వే స్టేషన్ లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు ఘనంగా జరిగాయి. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై దేశ గొప్పతనాన్ని చాటి చెప్పేలా చిన్నారులు చేసిన స్కిట్లు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం ముగిసిన అనంతరం జరిగిన సభలో రైల్వే అధికారులు, పలువురు ప్రముఖులు ప్రసంగించారు. దేశ రైల్వే చరిత్రలో గొప్ప దినమని రైల్వే శాఖ విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంటల్, హౌస్ కీపింగ్ మేనేజర్ యం. కిషోర్ అన్నారు. దేశవ్యాప్తంగా 554స్టేషన్ల పునారాబివృద్ధి, 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జి లు,అండర్ పాస్ ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ, జాతికి అంకితం చేసే కార్యక్రమాలు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఎంతో ఘనంగా జరిగాయన్నారు.

## మచిలీపట్నం రైల్వే స్టేషన్లో ఘనంగా జరిగిన అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధి ,శంకుస్థాపన వేడుకలు

● మచిలీపట్నంరైల్వే స్టేషన్ అభివృద్ధికి 28.6 కోట్లు మంజూరు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు ఘనంగా జరిగాయి. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై దేశ గొప్పతనాన్ని చాటి చెప్పేలా చిన్నారులు చేసిన స్కిట్లు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం ముగిసిన అనంతరం జరిగిన సభలో రైల్వే అధికారులు, పలువురు ప్రముఖులు ప్రసంగించారు. నేడు దేశ రైల్వే చరిత్రలో గొప్ప దినమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట గజేంద్ర అన్నారు. దేశవ్యాప్తంగా 554స్టేషన్ల పునారాబివృద్ధి,మరియు 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జి లు,అండర్ పాస్ ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ, జాతికి అంకితం చేసే కార్యక్రమాలు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఎంతో ఘనంగా జరిగాయన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 22 అండర్ పాస్ లు, పది స్టేషన్లు అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చెందుతాయని పునరాభివృద్ధికి రూ. 28.6 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఏడి ఎం ప్రకాష్ తెలియచేశారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులకు, వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న విజేతలకు నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ బహుమతులను అందజేశారు.

# మోపిదేవి నూతనపోలీస్ స్టేషన్ ప్రారంభించిన ఐజి..













**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా ,మోపిదేవి మండలం,మోపిదేవి లోని బస్టాండ్ ప్రక్కన 1.40లక్షల రూపాయలు తో నూతనగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ను అర్చక స్వాములు, వేద పండితులు, మంత్రోత్సవములతో ఘనస్వాగతం పలకగా అవనిగడ్డ శాసనసభ్యులు ,సింహాద్రి రమేష్ బాబు తో కలిసి ఏలూరు రేంజ్ ఐజీ ,జి.వి జి.అశోక్ కుమార్ ,కృష్ణా జిల్లా ఎస్పీ అధ్నాన్ నయీమ్అజ్మీ లు ప్రారంభించిన్నారు. మోపిదేవి మండలంలో ఎంతోకాలంగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న పోలీస్ స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఇప్పట వరకు చాలీచాలని అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ తో ఇబ్బంది పడ్డారని అధునాతన పద్ధతులతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ చాలా బాగుందని అన్నారు. ప్రముఖ దేవాలయం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి దగ్గరలో ఉండడం, వీఐపీల తాకిడి ఎక్కువగా ఉండటంతో స్టేషన్లో రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, స్వామివారి కి భక్తులు అధిక సంఖ్యలో వచ్చినప్పుడు బందోబస్తు ఏర్పాటుకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా చైర్మన్ ఉప్పల హారిక, మరియు ఉప్పల రాము, సింహాద్రి వికాస్,అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్ రావు , చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్, అవనిగడ్డ సీఐ, మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ, మరియు కోడూరు చల్లపల్లి ఘంటసాల ఎస్సైలు పోలీస్ అధికారులు, గ్రామ సచివాలయ మహిళా పోలీస్ లు, గ్రామపంచాయతీ సర్పంచ్ నందిగం మేరీ రాణి, వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ మహా శతావధానం దుర్గా మల్లేశ్వరునికి మహానైవేద్యం

● ప్రారంభ సభలో అతిథుల ప్రశంస









**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** బృహత్ ద్విసహస్రావధాని డా. మాడుగుల నాగఫణి శర్మ ప్రారంభించిన "శ్రీ దుర్గా సౌందర్యలహరి మహాశతావధానం" ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరునికి మహా నైవేద్యంగా భాసిల్లిందని అతిధులు రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షులు మరియు నగర శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, వెల్లంపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు, ఐఏఎస్, మా శర్మ, ఆలయ చైర్మన్ కర్ణాటి రాం బాబు, కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు మరియు తదితరులు ప్రశంసించారు. సోమవారం ఉదయం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నాగఫణి శర్మ అవధాన స్వర్ణోత్సవ సందర్భంగా మహాశతావధానం వైభవముగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైనది. అంతకు ముందు అవధానిని అతిధులు అధికారులు స్వాగతం పలుకగా వారితో కలిసి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. తదనంతరం మాజీ మంత్రివర్యులు అవ దాన సభను ప్రారంభించగా నాగఫణి శర్మ అమ్మవారిని, ఈశ్వరుణ్ణి స్తుతిస్తూ సాగింది. ఈ కార్యక్రమంనకు సంధాన కర్తగా అచ్చతెలుగు అవధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ వ్యవహరించగా, సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. 30 మంది పృచ్ఛకులు దత్తపదులివ్వగా అవధాని అలవోకగా అవలీలగా పూరణ చేసి ఆహుతుల ప్రశంశలందుకున్నారు. పృచ్ఛకులంతా పండితులవ్వడముతో అవధానం విశేషముగా ఆకట్టుకుందనడం అతిశయోక్తి కాదు.

## సింగమనేని పల్లి వాసికి వినికిడి యంత్ర వితరణ



**కందుకూరు, కలంకౌంటర్ :** రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఛైర్మెన్ ఉన్నం నళినీ దేవి ఆధ్వర్యం లో జరిగిన వినికిడి యంత్రాల వితరణ కార్యక్రమం కు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయిన వలేటివారిపాలెం మండలం సింగమనేని పల్లె వాసి బత్తిని శివరామయ్య కి సోమ వారం కందుకూరు లో నళినీ దేవి కార్యాలయం లో వినికిడి యంత్రాన్ని ఆమె అమర్చడం జరిగింది ... ఈ సందర్భం గా నళిని దేవి మాట్లాడుతూ ... ముందుగా యంత్రాలు ఇచ్చిన వారందరితో తమ ఆఫీస్ నుంచి సంపర్కం లో వున్నారని .. యంత్రాలు తీసుకున్న వారందరు పరికరాల పనితీరు సంతృప్తి కరం గా ఉందని ఆనందం గా చెపుతున్నారని చెప్పారు. బత్తిన శివరామయ్య మాట్లాడుతూ తానూ అనివార్య కారణాల వాళ్ళ క్యాంపు రోజున రాలేకపోయినా వారిని మళ్ళీ పిలిచి యంత్రాన్ని అమర్చడం చాల ఆనందం గా వున్నదని నళినీ దేవి కి కృతజ్ఞతలు తెలిపారు .

## స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన అడిషనల్ ఎస్పీ మహేష్..

● జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పి పి.మహేష్ .. ● బాపట్ల జిల్లా పోలీస్ స్పందనకు 56 పిర్యాదులు..



**బాపట్ల,కలంకౌంటర్ :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి పి.మహేష్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి వారితో మాట్లాడి వారి యొక్క సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సింగయ్య , స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం ఎమ్మెల్యేగా భరత్ ను ఎన్నుకోండి... నా కేబినెట్ లో మంత్రి పదవి ఇస్తా: సీఎం జగన్



**కుప్పం,కలంకౌంటర్ :** కుప్పం నియోజకవర్గం శాంతిపురంలో బహిరంగసభ హాజరైన సీఎం జగన్ కుప్పానికి చంద్రబాబు ఏం చేశాడంటూ విమర్శలు చంద్రబాబు ఇక్కడ ఇల్లు కూడా కట్టుకోలేదని వ్యాఖ్యలు భరత్ ను గెలిపిస్తే గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని వెల్లడి

## మహాత్మా గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** సిద్దిపేట మండలం బక్రీ చెప్యాలా గ్రామం నందు మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడిన నీచులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో పయనించి ఎన్నో దేశాల నాయకులకు స్ఫూర్తిగా నిలిచారాని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.

## తిరుమల కొండపై దారుణాలు అందరికీ తెలిసేలా చేశారు

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**గుంటూరు,కలంకౌంటర్ :** రమణ దీక్షితులను తిరుమల ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడి పదవి నుంచి టీటీడీ పాలకమండలి తొలగించి కొండపై దారుణాలు అందరికీ తెలిసేలా చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుమల ప్రతిష్ఠ దెబ్బతినేలా వైసీపీ నేతల అకృత్యాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. టీటీడీలో జరుగుతున్న అకృత్యాలను బయటపెట్టిన రమణ దీక్షితులుపై వేటు వేయడం బాధాకరమని లోకేశ్ అన్నారు. జరుగుతున్న దారుణాలను భక్తులకు తెలిసేలా రమణ దీక్షితులు చేశారని చెప్పారు. తిరుమల కొండపై టీటీడీ అధికారులు, వైసీపీ నేతలు కలిసి దారుణాలకు ఒడిగడుతున్నారని దుయ్యబట్టారు. రమణ దీక్షితులును అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం సీఎం జగన్ అహంకారానికి నిదర్శనమని చెప్పారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరతా : వసంత కృష్ణప్రసాద్



**మైలవరం,కలంకౌంటర్ :** రెండ్రోజుల్లో తాను టీడీపీలో చేరతానని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. సోమవారం ఐతవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "మైలవరం నియోజకవర్గంలో కార్యకర్తలందరితో కలిసి చంద్రబాబు వద్దకు వెళ్తాను. ఆయన సమక్షంలో టీడీపీలో చేరతా. దేవినేని ఉమతో నాకు వ్యక్తిగత ద్వేషాలు లేవు. టీడీపీ అధిష్ఠానం సమక్షంలో దేవినేనితో కలిసి అన్నీ మాట్లాడుకుంటాం. చంద్రబాబు, లోకేశ్‌ను వ్యక్తిగతంగా దూషించాలని జగన్ చెప్పారు. మైలవరం టికెట్ ఇస్తామంటూనే వ్యక్తిగత దూషణలు చేయమన్నారు. ఆ పార్టీలో ఉండలేక టీడీపీలో చేరుతున్నా. వైసీపీలో ప్రతిపక్షాలను దూషిస్తేనే మంత్రి పదవులు ఇస్తారని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# పార్లమెంట్ అభ్యర్థి ఎవరు?

● స్థానికులకు జై కొడతామంటున్న బాపట్ల వాసులు ● స్థానికేతరులు కు ఇస్తే తీవ్ర నష్టం కలిగించే పరిణామాలు





**బాపట్ల,కలంకౌంటర్ :** రాజకీయ రంగం లో ఎప్పుడు ఏమి జరుగుతుందా అని ప్రజలు రోజూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక్కడి రాజకీయాలు కూడ రోజుకో మలుపు తిరుగుతూ రసవత్తరంగా మారాయి. టీడీపీ అధిష్టానం వర్మకే అసంబ్లీ టికెట్ అని తేల్చేయటం తో కొంత సందిగ్ధం ప్రజలకు తీరింది. అదే విధంగా చంద్రబాబు నాయుడు పై కూడా విశ్వాసం పెరిగింది. కానీ పార్లమెంట్ అభ్యర్థి విషయంలో ఇంకా ఎటూ తేలని పరిస్థితి నెలకొంది. దీనికి ప్రధాన కారణం కులం. ఇక్కడ అబివృద్ధి అనేది కుల మతాలకు అతీతం గా ఎప్పుడు జరుగుతుంది. ఇప్పుడు పార్లమెంట్ అభ్యర్థులుగా వైసీపీ నుండి సైకిల్ ఎక్కిన ఉండవల్లి శ్రీదేవి, విద్యా వంతుడు, నిరుద్యోగుల పాలిట ఉద్యోగ ప్రదాత రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ అధికారి దగ్గుమల్ల ప్రసాదరావు. బాపట్ల లో ఆయన ప్రస్థానం చూస్తే ఒక్కసారిగా ఉప్పెన లాగా ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటారు. దీనికి ప్రధానంగా ఆయనకు కలిసొచ్చిన అంశాలు స్థానికత.ప్రసాదరావు బాపట్ల బిడ్డ అవటం అంతే కాకుండా విద్యావంతుడు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిపించి బాపట్ల ను అబివృద్ధి పథంలో నడపాలి అనే దృఢ సంకల్పం కలగటమే.అంటే టీడీపీ అధినేత చంద్రబాబు నాయకుడు ముందు చూపుతో అబివృద్ధి ఎలా చేస్తారో ఈయన రాజకీయాలలోకి రాకుండానే అలా చేశారు అంటే అతిశయోక్తి కాదు. ఈ అబివృద్ధి సేవా గుణం అంతటి తో నే ఆగకుండా సమాజంలో అనగారిన వారికి కూడా ప్రభుత్వం అందించే ఫలాలు నేరుగా అందించి, తనవంతు సాయం చేయాలి అనుకునిముందుకు సాగుతున్నారు. గతంలో ఈయన ఏ పార్టీ లో కూడా లేరు. అంటే నూతన అభ్యర్థి, ఎందరో నాయకుల వద్ద పని చేసిన అనుభవం వెరసి మంచి నాయకునిగా ఎదగాలనే ఆకాంక్ష ఈయనను ప్రజలకు దగ్గర చేసాయి. ఈ క్రమం లో బాపట్ల ఎంపీ స్థానానికి గతంలో వైసీపీ నుండి టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఉండవల్లి శ్రీదేవి పోటీలో ఉన్నారు. ఈ పరిణామాలతో టీడీపీ అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయిస్తే బాగుంటుంది అనే సందిగ్ధంలో పడ్డారు. చంద్రబాబు కు ,ఆయన ఆలోచనలకు, స్థానికతపై అన్ని అర్హతలు కలిగిన ప్రసాదరావు కు దాదాపు మొగ్గు చూపినట్లు విశ్వసనీయసమాచారం. కానీ మరో అభ్యర్థి పోటీలో ఉండి కుల సమీకరణాలు లో ఉండటం తో ఎటూ తేలని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు అబివృద్ధి, అనుభవం ఉన్న వ్యక్తా లేక పార్టీ మారి అబివృద్ధి ఎలా చేయాలో తెలియని వ్యక్తికి ఇస్తారా అంటూ బాపట్ల ప్రజలు ఉత్కంఠ గా ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు మంచి కోసం ఎప్పుడు పోరాడతారు అనే నమ్మకం తో మంచి వారిని అభ్యర్థి గా ప్రకటిస్తారని కోటి ఆశలతో ప్రజలు ఉన్నారు. అంతే కాకుండా ప్రసాదరావు నుఅభ్యర్థి గాఖరారు చేస్తే టీడీపీ తిరుగులేని విజయఢంకా బాపట్ల పార్లమెంట్ స్థాయి లో మోగిస్తుంది అనటం లో ఎటువంటి సందేహం లేదని ప్రజలు భావిస్తున్నారు. ఏదైనా పార్లమెంట్ అభ్యర్థికి గా ప్రసాదరావు అయితే టీడీపీ కి 2దశాబ్దాల తరువాత పూర్వవైభవం వస్తుంది అని విశ్లేషకులు చెబుతున్నారు.ఇప్పుడు అధికార పార్టీ ఎత్తులు, పై ఎత్తులు వేసి ఎలాగైనా అధికారం చేపట్టాలి అనే ఉద్దేశ్యం లో ఉన్న అధికార పార్టీ కి ప్రసాదరావు బాపట్ల కు ఒక అడ్డు అనేది ఆయన కార్యాచరణ, ప్రణాళిక తో ఇట్టే ప్రజలకు తెలిసింది.

# జనసేన టీడీపీల ప్రభంజనంలో వైసీపీ కొట్టుకుపోతుంది

● పార్టీలో చేరిన యస్సి , యస్టీ , బీసీ మహిళలకు పార్టీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించిన నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్







**గుంటూరు,కలంకౌంటర్ :** వైసీపీ పాలన కన్నా బ్రిటీష్ పాలనే నయమని ప్రజలు అనుకునే స్థాయికి వైసీపీ అరాచకాలు , దుర్మార్గాలు పరాకాష్టకు చేరుకున్నాయని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. వైసీపీ పాలనతో విసిగిపోయిన ప్రజలు జనసేన , టీడీపీ కూటమికి పట్టం కట్టడానికి సిద్ధమయ్యారని ఆయన పేర్కొన్నారు. సోమవారం జనసేన పార్టీ 17 వ డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు , మిద్దె నాగరాజుల ఆధ్వర్యంలో జరిగిన జనంలోకి జనసేన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎత్తురోడ్డు ఆంజనేయస్వామి గుడి నుంచి నల్లచెరువు బొమ్మల సెంటర్ వరకు భారీ ర్యాలీ జరిగింది. అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో పార్టీ శ్రేణులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్లు లక్ష్మీ దుర్గ , పద్మావతిలతో కలిసి ఏటుకూరు రోడ్డు దర్గా మాన్యం సెంటర్లో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యస్సి , ఎస్టీ , ముస్లిం , బీసీ వర్గాలకు చెందిన యువకులు , మహిళలు పెద్దఎత్తున పార్టీలో చేరారు. వీరందరికీ నేరేళ్ళ సురేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు నెలకొన్నాయన్నారు. జనసేన టీడీపీ ప్రభంజనంలో వైసీపీ కొట్టుకుపోవటం ఖాయమని జోస్యం చెప్పారు.డబ్బులు పార్టీ పెట్టుకుంటుంది అని చెబుతున్నా పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని దుస్థితిలో వైసీపీ ఉందని ఎద్దేవా చేశారు. వందకు పైగా సీట్లలో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవంటూ ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో వెన్నంటి నడిచిన దళితులను , ముస్లింలను , బీసీలను , కాపులను ఇంతగా దగా చేసిన ముఖ్యమంత్రి చరిత్రలో లేడంటూ విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి మోసాల్ని , కుట్రలను ప్రజలు గుర్తించారన్నారు. జగన్ రెడ్డి పేపర్ చూస్తూ చెప్పే విషపూరిత గుళికల్ని నమ్మటానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. గతంలో రికార్డు స్థాయిలో విజయాన్ని అందించిన ప్రజలే రానున్న ఎన్నికల్లో చరిత్రలో నిలిచిపోయే పరాజయాన్ని వైసీపీకి ఇవ్వనున్నారని నేరేళ్ళ సురేష్ అన్నారు.

# టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వర రావు



**విజయవాడ,కలంకౌంటర్ :** కుప్పం కెనాల్ మీద చంద్రబాబు హయాంలో 87 శాతానికి పైగా పనులు పూర్తయితే మిగిలిన 13 శాతం పనులు కూడా పూర్తి చేయలేని దద్దమ్మ, అసమర్థ ముఖ్యమంత్రి జగన్ నీ బడాయి కబుర్లకు అర్థముందా? అని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వర రావు అన్నారు. చంద్రబాబు డ్యాముల్లో నీళ్లు నిలబెట్టాడు. రిజర్వాయర్లలో నీళ్లు నిలబెట్టాడు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు హంద్రీనీవా పనులను 672 కిలోమీటర్ల మేర పరుగులు తీయించారు. ఆ 672 కిలోమీటర్లు పనులు నేనే పూర్తి చేశానని సిగ్గు లేకుండా చెప్పుకుంటావా? చిత్రావతి, గండికోట, పులివెందుల లిఫ్ట్ కింద ఎక్కడైనా ఒక్క ఎకరానికి నీరిచ్చావా? గాలేరు-నగరి సుజల స్రవంతిని గాలికి వదిలేశావు కదా. తెలుగుగంగ పనులేమైనా ముందుకెళ్లాయా? రాయలసీమ లిఫ్ట్ ఉద్ధరిస్తానన్నావు. ఏమైపోయింది? ఎన్ని వందల కోట్లు ఖర్చు పెట్టావు. సమాధానం చెప్పే దమ్ము ధైర్యం ఉందా? నువ్వా రాయలసీమను ఉద్ధరించింది? మీరు ఖర్చు పెట్టామని చెప్పుకుంటున్న రూ.22 వేల కోట్లలో ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు పెట్టారో చెప్పే దమ్ము ధైర్యం ఉందా మీకు, మీ ఇరిగేషన్ మంత్రికి? దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కుప్పం బ్రాంచి కెనాల్ లో రెండో లిఫ్ట నుంచి మూడో లిఫ్టకు నీళ్లు తీసుకురావడానికి 57 నెలలు పట్టిందని, రూ.30 కోట్లు ఖర్చు పెట్టానని నువ్వు డబ్బా కొట్టుకుంటావా, నువ్వు ఉద్ధరించినట్టు చెప్పుకుంటావా? ఎన్నికలకు పట్టుమని 40 రోజులు లేవు. నీ మూడు రిజర్వాయర్ల డ్రామాలు ఏంటి జగన్ రెడ్డీ?" అని దేవినేని ఉమా ధ్వజమెత్తారు.

# దుకాణాల నిర్వహణ కు వేలం పాట

**ఉలవపాడు,కలంకౌంటర్ :** మండల పరిధిలోని మన్నేటికోటలో వేంచేసి ఉన్న పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఆలయ కార్యనిర్వాహక అధికారి ప్రసాద్ అధ్యక్షతనటెంకాయలు మరియు చెరుకు గడల దుకాణాలకు బహిరంగ వేలం పాట నిర్వహించారు మార్చి నెలలో రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెరుగుతున్న భక్తుల రద్దీను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం యొక్క ఆదాయం పెంచే ఉద్దేశంతో దేవస్థాన పరిసరాలలో కొబ్బరికాయలు మరియు చెరుకు గడల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు ఈ బహిరంగ వేలం పాటల పాల్గొని గత సంవత్సరం కంటే ఎక్కువ రేటుతో కొబ్బరికాయలు మరియు చెరుకు గోడల షాపులకు వేలములో దక్కించుకున్నారు అని ఆలయ కార్యనిర్వాహక అధికారి తెలిపారు.



## స్పందన లో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ పి పరమేశ్వరరెడ్డి

-ఒంగోలు,కలంకౌంటర్ :



# అయ్యప్ప స్వామికి ఉత్తరా నక్షత్ర సేవ



**మచిలీపట్నం టౌన్ ,కలంకౌంటర్ :** స్థానిక చమ్మనగిరిపేట గాంధీ బొమ్మ శివాలయం ప్రాంగణంలోని అయ్యప్ప స్వామికి సోమవారం ఉత్తరా నక్షత్ర సేవ ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు నవ విధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు జరిగాయి. అనంతరం స్వామి వారిని కన్నుల పండుగగా అలంకరించి సహస్ర నామార్చన, పంచ హారతి సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే రంగంలో వస్తున్న మార్పులను కళ్లతో ప్రజలు శ్రద్ధగా గమనిస్తున్నారు

● భారత ప్రధాని నరేంద్ర మోదీ ● 27 కోట్ల రూపాయలతో మచిలీపట్నం రైల్వే స్టేషన్ ఆధునీకరణ







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అమృత్ భారత్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 554 రైల్వే స్టేషన్లలో పునరాభివృద్ధి పనులను, దాదాపు 1500 రైల్వే ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లకు రూ.41 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశామని, రైల్వే రంగంలో వస్తున్న మార్పులను కళ్లతో ప్రజలు శ్రద్ధగా గమనిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సోమవారం ప్రధాని మోదీ దృశ్య మాధ్యమం ద్వారా భూమి పూజ చేసి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ, గతంలో వందే భారత్ వంటి రైళ్ల గురించి ఏ ప్రభుత్వాలు ఆలోచన చేయలేదని, పదేళ్ల క్రితం వరకు రైల్వే స్టేషన్లు, బోగీల్లో అపరిశుభ్రంగా ఉండేవని ధ్వజమెత్తారు. మధ్యతరగతి వాళ్లు రైల్వే స్టేషన్‌కు వెళ్లే పరిస్థితి వచ్చిందని, పేద వారు కూడా రైళ్లలో ప్రయాణించే పరిస్థితి వచ్చిందని ప్రధాని మోదీ కొనియాడారు. 2014 లో భాజాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుంచి రైల్వేశాఖకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందని ఇందులోభాగంగా కొత్త రైల్వేలైన్లతో పాటు, రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలలో డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోందన్నారు అంతేకాకుండా, రైల్వేలలో 100 శాతం విద్యుద్దీకరన సాధన లక్ష్యంగా పని చేస్తున్న భారతీయ రైల్వే ఆ దిశగా చేపట్టిన పనులు పెద్దఎత్తున పురోగతి సాధించాయిని ప్రధాని పేర్కొన్నారు. అనంతరం మచిలీపట్నం ఒకటవ ఫ్లాట్ఫార్మ్ మీద జరిగిన సభలో విదార్థులచే నాట్య ప్రదర్శనలు, జ్యోతి ప్రజ్వలన తర్వాత మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ, చివరి రైల్వే స్టేషన్ గా పేరొందిన మచిలీపట్నం రైల్వేస్టేషన్ రూపురేఖలు మన కళ్ళ ముందే మారిపోనున్నాయిని . విదేశీ స్థాయిలో అబ్బురపరచే నిర్మాణాలను చేపట్టి, చిన్న రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు రైల్వేశాఖ సన్నద్ధం కావడం ఎంతో హర్షణీయమని . “అమృత్ భారత్ స్టేషన్ స్కీం” కింద తక్కువ ఖర్చుతోనే అధునిక సౌకర్యాలు సమకూర్చిన ప్రధాని మోదికి మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు మేయర్ తెలిపారు. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ ఏడిఎంఎం కె. ప్రకాశరావు మాట్లాడుతూ, తొలి దశలో ఆంధ్రప్రదేశ్ లో 270 కోట్ల ఖర్చుతో అనకాపల్లి, భీమవరం, ఏలూరు, కాకినాడ, తాడేపల్లి గూడెం, నర్సాపూర్, నిడదవోలు, ఒంగోలు, సింగరాయకొండ, తెనాలి, తుని రైల్వే స్టేషన్లు అభివృద్ధికి నోచుకోనున్నాయి. తరువాత రెండో దశలో బాపట్ల, చీరాల, ఆదోని, అనంతపురం, అనపర్తి, కంభం, ధర్మవరం, చిత్తూరు, గుడివాడ, గిద్దలూరు, గుత్తి, ఎమ్మిగనూరు, గుంటూరు, గుణదల, మచిలీపట్నం, మాచర్ల, కడప, మదనపల్లె స్టేషన్లను ఆధునీకరించనున్నారు. వీటితో పాటు రాజమండ్రి, తాడిపత్రి, శ్రీకాళహస్తి, సత్తెనపల్లి, సామర్లకోట, నంద్యాల, మంగళగిరి, మార్కాపురం, మంత్రాలయం, నడికుడి, నర్సరావుపేట, పాకాల, వినుకొండ, రాజంపేట, రాయనపాడు స్టేషన్లు ఆధునీకరించబాదనున్నట్లు ఆయన వివరించారు. మచిలీపట్నం స్టేషన్ సూపరెండెంట్ యువ నాగేశ్వరరావు మాట్లాడుతూ, 27 కోట్ల రూపాయలతో మచిలీపట్నం రైల్వే స్టేషన్ ఆధునీకరించబడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం స్టేషన్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లు , లిఫ్ట్ లు, ఎస్కలేటర్ నిర్మాణం, కొద్దిదూరంలో మరొక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ తో పాటు 3 ఫ్లాట్ఫార్మ్ లు మొత్తం పటిష్టంగా పైన షెడ్ నిర్మాణం, అలాగే సర్ఫేస్ డెవలప్మెంట్ , స్టేషన్ వెలుపల గ్రీనరీ, గార్డెన్ సర్క్యు లెట్ డెవెలప్మెంట్ పనులు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి , ముడా చైర్ పర్సన్ బొర్రా దుర్గా నాగ భవానీ విఠల్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం గజేంద్ర, క 12 వ డివిజన్ ఇంచార్జ్ బందెల థామస్ నోబుల్, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థుల కు వీడ్కోలు



**తిరువూరు (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** నారాయణ విద్యాసంస్థల కు చెందిన తిరువూరు నారాయణ స్కూల్ లో టెన్త్ క్లాస్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ నబీ ముఖ్యఅతిథిగా హాజరైనారు అలాగే నారాయణ విద్యాసంస్థలు ఏజీఎం హరీష్ ఆర్ ఐ గురు ప్రసాద్ ప్రిన్సిపల్ ఎం వెంకటరత్నం కోఆర్డినేటర్ శివరామ కృష్ణ . డీన్ వెంకటదాసు మ ఇతర సిబ్బంది పాల్గొని టెన్త్ క్లాస్ విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణ అలాగే భావితరాల్లో ఎలా సమాజంలో నడుచుకోవాలో వారికి వివరించారు.తర్వాత విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రజల కల సాకారం చేసాం

(మొదటిపేజీ తరువాయి)



బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్ట్‌ను చంద్రబాబు నిధులు పారే ప్రాజెక్ట్‌గా చేసుకున్నారు. ప్రాజెక్ట్ అంచనాలు పెంచి అయినవాళ్లకు కాంట్రాక్ట్‌లు కట్టబెట్టారు. చంద్రబాబు హయాంలో లాభాలు ఉన్న పనులు మాత్రమే చేశారు. వెల్లూరు మెడికల్ కాలేజీని చిత్తూరు జిల్లాకు రాకుండా చేసింది చంద్రబాబు. కులం, మతం, ప్రాంతం, పార్టీతో సంబంధం లేకుండా సంక్షేమాన్ని అందించాం. రాష్ట్రంలో పెన్షన్ల కోసం క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం లేకుండా చేశాం. ప్రతీనెలా ఇంటికే వచ్చి వలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారు. చంద్రబాబు హయంలో అరకొర ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఇప్పుడు ప్రతీ విద్యార్థికి వంద శాతం ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నాం. ఏ ఒక్కరూ మిస్ అవకుండా అందరికీ ప్రయోజనం చేకూరుస్తున్నాం. ప్రజలను మోసం చేయడానికి రంగుల మేనిఫెస్టోతో వస్తారు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకని ప్రశ్నించారు.

# మోపిదేవి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంబంధించి మోపిదేవి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం సాయంత్రం ఏకగ్రీవంగా జరిగింది.. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన మోపిదేవి మీడియా మిత్రుల సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కొండపల్లి శ్రీనివాసరావు (ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షులుగా కోసూరు కృష్ణమూర్తి( ఈటీవీ), ప్రధాన కార్యదర్శిగా కందుల సీతారామయ్య ( ఆంధ్రజ్యోతి) కోశాధికారిగా రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం (సాక్షి టీవీ) కార్యదర్శిగా పీరాటి ఏసు తులసిరామ్ (సిటీ కేబుల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి సహచర మిత్రులు అభినందనలు తెలియజేశారు.

# సంక్షేమం... అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం - పేర్ని కిట్టు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సంక్షేమ పథకాలతో పాటు, గ్రామాల అభివృద్ధి కి వై ఎస్ జగన్ నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక తో కృషి చేస్తుందని మచిలీపట్నం వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం సుల్తానగరం లో మచిలీపట్నం వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి పర్యటించారు. గ్రామానికి వచ్చిన వైస్సార్సీపీ నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాల ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి వైస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామంలో 91 లక్షల 80 వేల విలువైన రోడ్ లు వేశామని.నాడు నేడు క్రింద గ్రామం లో స్కూల్ అభివృద్ధి చేశామన్నారు. అలాగే 43.60 లక్షల తో గ్రామ సచివాలయని, 23.94 లక్షల తో రైతు భరోసా కేంద్రం ను, 20.80లక్షల తో విలేజ్ క్లినిక్ ప్రారంభించమన్నారు. రాష్ట్రము లో ప్రజల సంక్షేమానికి 125 సార్లు బటన్ నొక్కిన జగన్ కోసం రానున్న ఎన్నికలో 2 సార్లు బటన్ నొక్కి వైస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. వైస్సార్సీపీ పథకాలతో ప్రజలకు మరింత చేరువవడం తో ఒరవలేక వైసీపీ బ్యానర్ లను చించి పైశాచిక చర్యలకు ప్రతిపక్షం పాల్పడుతున్నారనన్నారు. ప్రతిపక్షం ఎన్ని పిల్లి మొగ్గలిసిన వైస్సార్సీపీ గెలుపు ను అడ్డుకోలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మచిలీపట్నం మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మా, డిప్యూటీ మేయర్ విజయలక్ష్మి, జే సి ఎస్ కన్వీనర్ వాలిశెట్టి రవి శంకర్, గ్రామ ఇంచార్జి వెంకటేశ్వరావ్, కార్పొరేటర్ లు, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సి ఎం సభకు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ వకుల్ జిందాల్





**బాపట్ల,కలంకౌంటర్ :** మార్చి 3న బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం లో కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు గ్రామంలో జరగనున్న సిద్ధం సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో సభాస్థలి ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. జిల్లా ఎస్పీ సభాస్థలి, పార్కింగ్ ప్రదేశాలకు అనువుగా ఉండే ప్రదేశాలను పరిశీలించారు. సిద్ధం సభకు వచ్చే ప్రజలకు, గుంటూరు వైపు, ఒంగోలు వైపు, హైదరాబాద్ వైపు నుంచి వెళ్ళు, వచ్చు ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి, బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడం గురించి అధికారులకు పలు సూచనలు తెలియజేసినారు. అనంతరం పార్కింగ్ కు అనువైన ప్రదేశాలను పరిశీలించి పార్కింగ్ కు అనువుగా సిద్ధం చేయాలని తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

# సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే
- తెలుగుదేశం , జనసేన కూటమి గెలుపుఖాయం.....
- సామాజిక న్యాయానికి తూట్లుపొడిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.....



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదటి విడతగా విడుదల చేసిన 94 మంది అభ్యర్థుల జాబితాలో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీలకు అధికశాతం సీట్లు కేటాయించి సామాజిక న్యాయం పాటించారని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనారిటీలకు పార్టీ పదవులలోను , ప్రభుత్వ పదవులలోను సముచిత స్థానం కల్పించి రాజకీయంగా , ఆర్థికంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తూ వస్తుందని మోషే గుర్తుచేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీ ఎమ్మెల్యే అభ్యర్థులను వేరే అసెంబ్లీ నియోజకవర్గాలకు మారుస్తూ వారిని అవమానిస్తున్నారని మోషే మండిపడ్డారు. సామాజిక న్యాయం పాటిస్తూ తెలుగుదేశం , జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ కు మోషే అభినందనలు , ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజలు ఏకమై తెలుగుదేశం , జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం , ఆవశ్యకత ఉందని మోషే పిలుపునిచ్చారు. భావితరాలకు భవిష్యత్తు ఉండాలన్నా , రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా , ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీ ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందాలన్నా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతాయని మోషే ఆశాబావం వ్యక్తంచేశారు. సామాజిక న్యాయానికి తూట్లు పొడిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని , జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలుగుదేశం , జనసేన కూటమి ఆధ్వర్యంలో ఇంటికి సాగనంపుతామని మోషే హెచ్చరించారు.....

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం సభాస్థలి, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్..



**అద్దంకి,కలంకౌంటర్ :** మార్చి 3న బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు గ్రామంలో జరగనున్న సిద్ధం సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో సభాస్థలి ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఫిబ్రవరి 26న సోమవారం స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారు. జిల్లా ఎస్పీ సభాస్థలి, పార్కింగ్ ప్రదేశాలకు అనువుగా ఉండే ప్రదేశాలను పరిశీలించారు. సిద్ధం సభకు వచ్చే ప్రజలకు, గుంటూరు వైపు, ఒంగోలు వైపు, హైదరాబాద్ వైపు నుంచి వెళ్ళు, వచ్చు ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి, బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడం గురించి అధికారులకు పలు సూచనలు తెలియజేసినారు. అనంతరం పార్కింగ్ కు అనువైన ప్రదేశాలను పరిశీలించి పార్కింగ్ కు అనువుగా సిద్ధం చేయాలని తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ తో పాటు చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాద్ రావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు , అద్దంకి రూరల్ సీఐ ఏ.శివరామకృష్ణారెడ్డి , అద్దంకి టౌన్ సిఐ పి.కృష్ణయ్య , సంతమాగులూరు సీఐ కె.నరసింహారావు , మార్టూరు సర్కిల్ సిఐ సి.సీతారామయ్య గారు, మార్టూరు సిఐ ఎస్.వి.రాజశేఖర్ రెడ్డి, చీరాల రూరల్ సీఐ ఎన్.సత్యనారాయణ ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




రానున్న సారత్వీక ఎన్నికల నేపథ్యంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో పలు శాఖల అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధి విధానాలపై అనేక సూచనలు, సలహాలు, అవగాహన కల్పిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.
–బాపట్ల,కలంకౌంటర్ :

# ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైకాపాకు బిగ్ షాక్!

- టిడిపిలోకి ఎమ్మెల్యే పార్థసారధి, భవకుమార్, తుమ్మల చంద్రశేఖర్
- పసుపు కండువా కప్పి ఆహ్వానించిన లోకేష్







**అమరావతి,కలంకౌంటర్ :** అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు షాకుమీద షాకులిస్తున్నారు. ఎన్నికలనాటికి ఆ పార్టీలో ఎంతమంది ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. పెనమలూరు ఎమ్మెల్యే, ప్రముఖ బిసి నాయకుడు కొలుసు పార్థసారధి, విజయవాడ నగర వైసిపి అధ్యక్షుడు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ సోమవారం యువనేత లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉండవల్లిలోని నివాసంలో ముగ్గురు నేతలకు లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు ద్వారా మాత్రమే సాధ్యమని నమ్మి తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ...రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలసి పనిచేసేందుకు వచ్చిన పార్థసారధి, భవకుమార్, చంద్రశేఖర్ తో పాటు చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు. తెలుగుదేశంపార్టీలో అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యత, గౌరవం ఉంటాయని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో పెనమలూరు నియోజకవర్గం నుండి వల్లభనేని సత్యనారాయణ(ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్), నెరుసు రాజ్యలక్ష్మి(కంకిపాడు ఎంపీపీ) ధూళిపూడి కృష్ణకిషోర్(కంకిపాడు వైస్ ఎంపీపీ), రొండి కృష్ణా యాదవ్(జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్), మాదలి రామచంద్రారావు(మండల పార్టీ అధ్యక్షులు), లోయ ప్రసాద్(బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), లింగమనేని సత్యవేణి(సీతారామపురం సర్పంచ్), పోలవరపు బొబ్బి(తాడిగడప మాజీ ఎంపీటీసీ), పార్టీ నేతలు కొలుసు పోతురాజు, నిడుమోలు పూర్ణచంద్రరావు, కొడాలి రవి, మండవ ప్రగతి, నలి మాధవ్, దుద్దుకూరి వెంకటకృష్ణారావు, బోడపాడు శంకర్, విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి తుపాకుల మహేష్ (వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి), పుప్పాల వెంకటసుబ్బారావు (సీనియర్ నాయకులు), మేకల విజయలక్ష్మి (గొల్లపూడి మార్కెట్ యార్డు డైరక్టర్), చెన్ను సురేష్ (విజయవాడ నగర వైసిపి యూత్ జనరల్ సెక్రటరీ), ఇజ్జడ ప్రదీప్ (సిటీ వైసిపి పబ్లిసిటీ విభాగం కార్యదర్శి),ఉప్పులేటి అనిత (నగర వైసిపి లీగల్ సెల్ విభాగం కార్యదర్శి), పొలిమెట్ల డానియేల్ (అఖిలభారత క్రిస్టియన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్), నర్రా అరుణ్ బాబు (వైసిపి సిటీ యువజనవిభాగం కార్యదర్శి), సోనా సునీత, సోనా జయకుమార్, సోనా రాజేశ్వరి, కురుముల రాజా, షేక్ నాగూర్ తదితర ముఖ్యనేతలు యువనేత సమక్షంలో పార్టీలో చేరారు.

# కుప్పం రైల్వే స్టేషన్ అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు,కలంకౌంటర్ :** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ ల పునారాభివృద్ధి కి ప్రధాని నరేంద్ర మోది శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా కుప్పం రైల్వే స్టేషన్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కుప్పం నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం అభివృద్ధికి రైల్వే కీలకమని అన్నారు. కుప్పం రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం వుందని, రైల్వే స్టేషన్ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పీయస్ మునిరత్నం, రైల్వే డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# టైలర్స్ డే కి సబ్ కలెక్టర్ కి, డి ఎస్ పి కి ఆహ్వానం





**కందుకూరు,కలంకౌంటర్ :** టైలర్స్ డే సందర్భముగా జరిగే కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ కల్కట్టర్ , డీఎస్పీ , మున్సిపల్ కమీషనర్ లను ఆవ్వహా నించిన టైలర్ అసోసియేషన్ సభ్యులు.

# యోగానంద నారసింహ క్షేత్రం గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధికి భక్తుల వినతి..

- స్పందించిన మంత్రి ఆది మూలపు..
- పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని పంచాయితీరాజ్ అధికారులకు మంత్రి ఆదేశం..



**సింగరాయకొండ,కలంకౌంటర్ :** దక్షిణ సింహాచలం పాత సింగరాయకొండ శ్రీశ్రీశ్రీ యోగానంద లక్ష్మి నారసింహ క్షేత్రం శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మి నారసింహ స్వామి దేవస్థానం గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధి పనులు చేపట్టి భక్తులకు గిరి ప్రదక్షిణ సౌకర్యం కల్పించాలని భక్తులు సోమవారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గం వై ఎస్ ఆర్ సి పి సమన్వయ కర్త ఆది మూలపు సురేష్ ని కోరారు. శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని గ్రామ పర్యటన కి వచ్చిన ఆయన ముందుగా వరాహాలక్ష్మీనారసింహ,యోగానంద లక్ష్మి నారసింహ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామి వారి భక్తులు దేవ స్థానం ప్రాంగణం లో మంత్రిని కలిసి దేవాలయ అభివృద్ధి లో భాగంగా స్వామి వారి గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని కోరారు. యోగానంద లక్ష్మి నారసింహ క్షేత్రం పరిధిలో తూర్పు దేవుడి బాట, దక్షిణం స్వామి వారి రథం వైపు, కొండ మీదికి పోవుమార్గం నుండి భవనాషి కి తూర్పు కొండకి పడమర వైపు నుండి దేవుడి బాట వరకు పక్కా రోడ్డు మార్గం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని మంత్రిని భక్తులు కోరడం తో స్పందించిన మంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని మండల పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటింటి ప్రచారంతో ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** వరుసగా 3వరోజు కందుకూరు పట్టణం లోని 32 వార్డులో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచిన టిడిపి ఇంచార్జి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు. సాయినగర్ 7, 8 లైన్లలో గడప గడపకు తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించిన నాగేశ్వరరావు. రాజధాని అమరావతి విషయంలో జగన్ చేసిన మోసాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా నాగేశ్వరరావు కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ లాంటి హామీలు అమలు చేయకుండా ప్రజలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. ఈ ఐదేళ్లలో అక్రమంగా సంపాదించిన సొమ్మును ఓటర్లకు పంచి మళ్లీ అధికారంలోకి రావాలన్నదే జగన్ ఆలోచన అని, ప్రజలు ఈసారి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 24 మండలాల కందుకూరు రెవెన్యూ డివిజన్ ను ముక్కలుగా చేసి, కేవలం 7 మండలాలతో సరిపెట్టారని.. దాని ఫలితంగా కందుకూరు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా తరలిపోవడానికి ప్రస్తుత పాలకులే కారణమని నాగేశ్వరరావు విమర్శించారు. కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపటం పెద్ద పొరపాటని, దానివల్ల కలిగే దుష్ఫలితాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు తెలుస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం రాగానే కందుకూరును ప్రకాశం జిల్లాలో కొనసాగిస్తానన్న చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీని కూడా నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, వార్డు నాయకులు ఉన్నం వీరాస్వామి, డబ్బుగోట్టు మల్లికార్జున, దామా వెంకటేశ్వర్లు, మెట్ల అశోక్ బాబు, పువ్వాడి రమేష్, నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, ముచ్చు వేణు, షేక్ సలాం,

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com